క్లుప్తంగా

పంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న వరప్రసాద్ కుటుంబసభ్యులు

మునగాల : మండల కేంద్రానికి చెందిన లకుమారపు రత్నమాల ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి చెంది మూడు నెలలైన సందర్భంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మృతురాలు భర్త వరప్రసాద్ గ్రామ పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

మట్టపల్లి ఆలయానికి వాటర్ కూలర్ బహూకరణ



వాటర్ కూలర్‌ను ప్రారంభిస్తున్న యూనియన్ బ్యాంక్ మేనేజర్లు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా హుజూర్‌నగర్ మేనేజర్ బాలకృష్ణ, రీజినల్ మేనేజర్ ఖమ్మం వై.హనుమంతరెడ్డిలు రూ.50 వేల విలువ గల వాటర్ కూలర్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు చల్లటి తాగునీరు తాగాలని ఉద్దేశంతో ఈ వాటర్ కూలర్ బహూకరించినట్లు తెలిపారు. అనంతరం దాతలను ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ నవీన్‌కుమార్, అర్చకులు సత్కరించారు. కార్యక్రమంలో అర్చకులు బ్రహ్మాచార్యులు, కిలారు శ్రీనివాసరావు, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాసరెడ్డి

మఠంపల్లి : మండల కేంద్రంలో స్థానిక క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ స్పెషల్ నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రికెట్ పోటీలను యువత ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ముక్కంటి, బాలరాజు, సురేష్, నాగరాజు, చిట్టిబాబు, మధు, పవన్, సైదులు, మత్తయి, మరియన్న, తదితరులు ఉన్నారు.

చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి



మానస తండ్రి గుంజ ఉపేందర్‌ను ఓదారుస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అనంతగిరి : అనారోగ్యానికి గురైన విద్యార్థిని చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని చనుపల్లి గ్రామానికి గుంజ మానస (18) బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టడంతో గత కొద్దిరోజుల కిత్రం తీవ్ర అనారోగ్యానికి గురైంది. దీంతో ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో చికిత్సను అందించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శుక్రవారం హైదరాబాద్ తరలించారు. ఆదివారం తెల్లవారుజామున మానస చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. కాగా, మానస మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బాణోతు బాబునాయక్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు.

ఒకే ఈతలో రెండు దూడలు



రెండు దూడలకు జన్మనిచ్చిన ఆవు

మోతె: మండల పరిధిలో కాశిగూడెంలో ఎస్‌కే జాని అనే రైతుకు జత ఆవులు ఉన్నాయి. ఆ రెండింటిలో ఒక ఆవు ఆదివారం రెండు దూడలకు జన్మనిచ్చింది. ఆవులు ఒకే ఈతలో రెండు దూడలకు జన్మనివ్వడం అరుదుగా జరుగుతుందని రైతులు అనుకుంటున్నారు.

వాగు కష్టాలు తీరేదెప్పుడో..

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- బ్రిడ్జి నిర్మించాలని వేడుకోలు

మోతె : మండలంలోని రావిపహాడ్‌- సిరికొండ గ్రామాల మధ్య గల వాగుపై బ్రిడ్జి నిర్మాణం కాగితాలకే పరిమితం అవుతోంది. దీంతో వార్షాకాలంలో ప్రజలు వాగు దాటేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. చెర్వు అలుగు పోసినప్పుడు రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్వం రావిపహాడ్ నుంచి సిరికొండ, మోతె మండల కేంద్రానికి వెళ్లేందుకు ప్రజలు రావిపహాడ్ పెద్ద చెరువు వాగు దాటి డొంక మార్గం గుండా నడిచి వెళ్లేవారు. ఈ డొంకను గత 30 ఏండ్ల క్రితం రహదారిగా మార్చారు. కానీ వాగుపై వంతెన నిర్మించలేదు. అయితే రావిపహాడ్ గ్రామంలో 300 ఎకరాల విస్తీర్ణంలో పెద్ద చెరువు ఉంది. ఈ చెరువు ఆధారంగా 7 వందల ఎకరాలు సాగు చేస్తున్నారు. రావిపహాడ్ పెద్ద చెర్వు నీటితో రావిపహాడ్,



రావిపహాడ్ పెద్ద వాగు

అప్పన్నగూడెం, మేకలపాడుతండా, సిరికొండ, బుర్కచర్ల గ్రామాల పరిధిలో ఉన్న వ్యవసాయ భూములు సాగు చేస్తున్నారు. వర్షాకాలంలో రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం వాగు దాటి వెళ్లాలంటే రైతులు నానా అవస్థలు పడుతున్నారు. వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అనేకసార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందించినా ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం

వర్షాకాలంలో రావిపహాడ్ పెద్ద చెరువు నిండి అలుగు పోస్తే రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణించాల్సి వస్తోంది. అధికారులు చొరవ చూపి వాగుపై బ్రిడ్జి నిర్మించాలి.

– ఎద్ల పద్మారావు, రైతు, రావిపహాడ్,

వంతెన నిర్మించాలి

రావిపహాడ్ – సిరికొండ గ్రామాల మధ్య పెద్ద చెర్వు వాగుపై వంతెన లేకపోవడంతో మోతె, ఆత్మకూర్(ఎస్) మండలాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో రాకపోకలు సాగడం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వాగుపై వంతెన, బీటీ రోడ్డు నిర్మించాలి.

– కోట మధుసుదన్‌రెడ్డి, రైతు, రావిపహాడ్

ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలి

మునగాల : ఈ నెల 27న జరగనున్న నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, మండల కోఆర్డినేటర్ బొలిశెట్టి కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మునగాల మండల కేంద్రంలో నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు బద్రంరాజు కృష్ణప్రసాద్, ప్రధాన కార్యదర్శి వేముల వీరబాబు, ఉపాధ్యక్షుడు మండవ సైదులు, మైలారశెట్టి నాగేశ్వరరావు, గోవిందాచారి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బొలిశెట్టి కృష్ణయ్య

బీసీ డిక్లరేషన్ తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

కోదాడ : బీసీ డిక్లరేషన్ అమలు తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ (టీఎస్ఏ) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్ కోరారు. ఆదివారం కోదాడలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కామారెడ్డిలో నిర్వహించిన బీసీ డిక్లరేషన్ ప్రకారం జనగణన చేసిన అనంతరం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 2 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. సామాజిక న్యాయం గురించి నిత్యం చెపుతున్న కాంగ్రెస్ పార్టీ బలహీన వర్గాలకు అన్యాయం చేసేవిధంగా పదవుల్లో అగ్రవర్గాలకే పెద్దపీట వేస్తుందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో బీసీలంతా ఏకమై ఉద్యమిస్తారని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్ఎం శ్రీకాంత్‌యాదవ్

హనుమాన్ జయంతి కరపత్రం ఆవిష్కరణ



హనుమాన్ జయంతి కరపత్రం ఆవిష్కరిస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : జూన్ ఒకటవ తేదీన నిర్వహించబోయే హనుమాన్ జయంతిని విజయవంతం చేయాలని అభయాంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని గోవిందపురంలో గల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ జయంతి కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రంగబ్రహ్మాచార్యులు, కమిటీ సభ్యులు కె.వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, గౌరవ సలహాదారులు కోల నాగేశ్వరరావు, శ్రీనివాస్ గుప్త, కమిటీ సభ్యులు పిచ్చయ్య, ఆదినారాయణ, శ్రీనివాస్, వీరబాబు, ధనుంజయ, రాజు, రవీందర్‌రెడ్డి, వేణు, గోపి, నరేష్, ప్రభాకర్, మహేష్, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో 'కర్మ' షూటింగ్

కోదాడరూరల్: శ్రీవెంకటేశ్వర మూవీ మేకర్స్ బ్యానర్‌పై బేబీ లిఖిత సమర్పణలో నిర్మిస్తున్న కర్మ అనే లఘు చిత్ర షూటింగ్‌ను ఆదివారం కోదాడ పట్టణంలోని కోదండ రామాలయంలో పీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిత్ర బృందంతో కలిసి ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నిర్మాత మచ్చ ఉపేందర్, డైరెక్టర్ తిరుప్ ఏర్పుల, నటీనటులు విజేతసాయి, నానిప్రతాప్, శ్రీరంగం శ్రీనివాస్, నిస్సీ, అనుతో పాటు పీఏసీఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, వంగవీటి రామారావు, నరేష్, డేగ శ్రీధర్, గంధం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



షూటింగ్‌ను ప్రారంభిస్తున్న పీసీసీ సభ్యుడు చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి

రక్తదానం

హుజూర్‌నగర్ : రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను కాపాడొచ్చని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో దుర్గా అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో డీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపల్ పంపు ఆపరేటర్ షేక్ రషీద్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా బాబురావు రక్తదాతను అభినందించారు.



రక్తదానం చేస్తున్న రషీద్

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నడిగూడెం : గురువులతో 1991- 92 బ్యాచ్ విద్యార్థులు



మేళ్లచెరువు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీకొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991- 92 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానిక కొల్లు కోటయ్య మెమోరియల్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరుపుకున్నారు. 30 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని నాటి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు యాదగిరిరావు, రంగాచారి, నారాయణరావు, గుండు సైదులు, జీడికల్‌రావు, రవి, లక్ష్మీనారాయణ, బాబూరావులను ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి రూ.10 వేల విలువైన రెండు బీరువాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దున్నా రాము, మోత్కూరి శ్రీను, దున్నా వెంకటేశ్వర్లు, ఎంఏ.జబ్బార్, రమ, శ్రీలక్ష్మి, ఇందిర, నాగేశ్వరరావు, గౌస్, శ్రీనివాస్, సైదులు, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

మఠంపల్లిలోని వీవీహెచ్ఎస్‌లో...

మఠంపల్లి : మండల కేంద్రంలోని వీవీహెచ్ఎస్‌లో 2001 -2002 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం స్థానికంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం బ్రదర్ వినోద్ రెడ్డి, హెచ్ఎం అగస్టీన్‌థామస్, రిటైర్డు ఉపాధ్యాయులు బాలరెడ్డి, రాజయ్య, లూర్దురెడ్డి, మేరీస్టెల్లా, భవానీ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పెదవీడులో..

మండలంలోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆనాటి గురువులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. 25 సంవత్సరాల తరువాత కలుసుకున్న వారు తమ అనుభవాలను పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



మఠంపల్లిలోని వీవీహెచ్‌లో..

సుందరయ్య ఆశయసాధనకు కృషిచేయాలి

మునగాల : దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, సీపీఐ ఎం పార్టీ వ్యవస్థాపకుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు నేటి యువత కృషిచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకుడు బుర్రి శ్రీరాములు కోరారు. సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా మునగాల మండల కేంద్రంలో ఆదివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యవర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, వీరబోయిన వెంకన్న, డి.స్టాలిన్‌రెడ్డి, బి.కృష్ణారెడ్డి, ఎం.వెంకటాద్రి, ఉపేందర్, రామకృష్ణారెడ్డి, గురవయ్య, పిచ్చయ్య, వెంకట కోటమ్మ, డీవైఎఫ్ఐ నాయకులు గడ్డం వినోద్, శాంతి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

కొక్కిరేణిలో..

మండలంలోని కొక్కిరేణిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యుడు రేఖ లింగయ్య, గ్రామశాఖ నాయకులు నిడిగొండ శంభయ్య, రావులపెంట వెంకన్న, బ్రహ్మం, డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చినసైదులు, రావులపెంట శ్రీను, పిల్లుట్ల సైదులు, హరీష్, రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య

కోదాడరూరల్ : దోపిడీ, అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శప్రాయుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం సీనియర్ నాయకుడు డాక్టర్ సూర్యనారాయణ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జుట్టుకొండ బసవయ్య, పట్టణ కార్యదర్శి ముత్యాలు, వి.రంగారావు, దాసరి శ్రీనివాస్, భీమయ్య, మరియమ్మ, ఇక్బాల్, జానీ, కృష్ణ, వెంకన్న ఉన్నారు.



హుజూర్‌నగర్ : పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

గోపాలపురంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతిని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి సిద్దెల వెంకటయ్య, మండల కమిటీ సభ్యులు చందాల భిక్షం, వెంకటరెడ్డి, సాయిలు, వెంకటేశ్వర్లు, సైదులు ఆంజనేయులు, గోవింద్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య

హుజూర్‌నగర్ : దక్షిణ భారతదేశానికి ఆదర్శ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం హుజూర్‌నగర్‌లోని అమరవీరుల స్మారక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మం, శ్రీను, హుస్సేన్, సైదులు, వెంకటేశ్వర్లు, మురళి, యోనా, వీరమల్లు, వీరబాబు, వీరయ్య, వెంకటనారాయణ, వీరబాబు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

కొండాపురంలో..



మునగాల : సుందరయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

చిలుకూరు : మండలంలోని కొండాపురం గ్రామంలో పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కమ్యూనిస్టులు సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జె.నరసింహారావు, మండల కార్యదర్శి నాగాటి రాములు, మాజీ సర్పంచ్ బుడిగెం రామారావు, యాదాల వీరస్వామి, కత్తిబాబు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని అరిబండి భవనంలో కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పారేపల్లి శేఖర్‌రావు, పార్టీ మండల కార్యదర్శి కోదమగుండ్ల నగేష్, మీనయ్య, రామ్మూర్తి, రుద్రమ్మ, శ్రీనివాస్‌రావు, లింగయ్య, శ్రీను, వెంకన్న, ఏసు, ముసలయ్య, సైదులు తదితరులున్నారు.

సుందరయ్య జీవితం ఆదర్శనీయం

మోతె : పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం మోతె మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో కమ్యూనిస్టు నేత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ములుకూరు గోపాల్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంటగాని ఏసు, కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, కొక్కిరేణి సత్యనారాయణ, దోసపాటి శ్రీను, ఎడమ పద్మ, కొండ శ్రీరాములు, గురిజాల వెంకన్న, ఇంద్ల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెంలో..

నడిగూడెం : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆదివారం సీపీఎం నేత దివంగత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ కొరట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు, బీరవల్లి సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



కోదాడరూరల్ : సుందరయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలో పుచ్చపల్లి సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కె యాకూబ్, వీరయ్య, సంతోష్, కుర్షిత్, నాగమణి, మట్టయ్య, రాములు, రమణ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో..

మేళ్లచెరువు : మండల కేంద్రంలో సీపీఎం నేత పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు, గుండు సైదులు, బద్దుల సైదులు, ఆదినారాయణ, అశోక్, నరసింహరావు, జగన్, శ్రీను, సామేలు, దుర్గయ్య, నరేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి దివంగత పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పాండునాయక్, మండల కార్యదర్శి మాళోతు బాలు, జగన్‌మోహన్‌రెడ్డి, సయ్యద్‌రన్ మియా, కె.వెంకటరెడ్డి, రాము, కోటయ్య, శంభయ్య, హరిభిక్షం, వెంకటరెడ్డి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.



గరిడేపల్లిలో..



నేరేడుచర్లలో..

నేడు హుజూర్‌నగర్‌కు ఈటల రాజేందర్ రాక


హుజూర్‌నగర్ : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సోమవారం హుజూర్‌నగర్ వస్తున్నట్లు ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అంబళ్ల నరేష్ ఆదివారం తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత పాల్గొంటారని చెప్పారు. పట్టణంలో ప్రెస్‌మీట్ ఉంటుందని పేర్కొన్నారు.

హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నడిగూడెం : మండల పరిధిలోని రత్నవరంలో గల హరిహర క్షేత్రంలో ఆదివారం బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవ, మంగళవాయిద్యాలతో మామిడి తోరణాలు కట్టుట, గణపతి పూజ తీర్థప్రసాదాల వితరణ, భూదేవి కల్యాణం, అభిషేకాలు తదితర కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీరు వృథా

చిలుకూరు : పాత చిలుకూరులోని గ్రామ పంచాయతీ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ లీకై గత కొన్ని రోజులుగా నీరు వృథాగా పోతోంది. వీధుల్లో నీరు పారుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈ విషయమై అనేకసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అసలే ఎండకాలంలో నీరు దొరక్క అల్లాడుతుంటే మిషన్ భగీరథ అధికారులు నీటి వృథాపై నిర్లక్ష్యం వహించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. వెంటనే స్పందించి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.



చిలుకూరులో వృథాగా పోతున్న మిషన్ భగీరథ నీరు